గురజాడ వీధి

# ఈ శిల్పం శిల కాదు

## - ఎమ్.వి.వి. సత్యనారాయణ



కారుపార్క్ చేసి చుట్టూ చూశాడు చైతన్య.

రాత్రి ఏడయ్యింది.

ఎలక్ట్రిక్ స్తంభాలు, ట్యూబ్‌లైట్లు పటాటోపంగా వున్నాయి.

వెలుతురు మాత్రం శూన్యం! ఫిజిక్స్ బిల్డింగ్, అవుట్‌గేట్‌కి పోయే రోడ్డూ చీకట్లో మునిగిపోయాయి. ఒక ట్యూబ్‌లైట్ మాత్రం కొనవూపిరితో కొట్టుకుంటూ అప్పుడప్పుడు మినుకు మినుకు మంటోంది. మెరుపులాంటి వెల్తురు యిస్తూ.

ఫిజిక్స్ బిల్డింగ్‌కి లంబరేఖ లాగా వుంది రోడ్డు. రోడ్డుకి రెండు పక్కలా అశోక వృక్షాలు, ఒక వైపుగా ఖాళీ స్థలం, రెండో వైపు లలిత కళాశాఖా,శాఖ వాకిట్లో రకరకాల విగ్రహాలూ, సిమెంట్‌ను స్టీల్‌తో పోతపోసిన నమూనాలు, కాల్చడంలో అటూ యిటూ అయివేల పాలైన విగ్రహాలు–వాటికి అవతల...

చైతన్య అడుగులు అశోక వృక్షాల మధ్యలో సిమెంట్ తిన్నెల వద్ద పాతుకు పోయాయి.

నల్లటిశిలా విగ్రహం, భారీగా వున్న ఆడది నగ్నంగా! మొండి చేతుల్తో కళాకారుడిలో తపన! తీరని దాహం! రెండు చేతులకూ కూడా పట్టనంత మేరకు ఆమెలో యవ్వన గిరులు సృష్టించి తృప్తిపడ్డాడు. వీనస్‌కి నెగిటివ్ ఫిల్మ్‌లాగా వుందామె.

ఆమె పక్కనే గోధుమరంగులో.. సుషమ..

మెరుపు మెరిసింది 'సుషమా!'

అతడి మెదడులో ప్రకంపనాలు మొదలయ్యాయి. కళ్ళముందు చీకటి తెరలు ఒక్కసారిగా విచ్చుకుపోయి అనంత తేజోవంతమైన కాంతి వలయంలో...వలయం మధ్యగా దివ్యసుందర విగ్రహం.

దంతంలాగా మెరిసే శరీరం ఆమెది! చిరునవ్వులు చిందే కళ్ళు! అంగుళం అంగుళం కణంకణం తీర్చి దిద్దిన సౌందర్యం! ఆకర్షణ కలబోసిన పుత్తడి బొమ్మ సుషమ!

'ఏమిటిలా చూస్తున్నావు?' అడిగింది సుషమ.

పెదిమల చాటున దానిమ్మ గింజలు తళుక్కుమన్నాయి. చెక్కిళ్ళు మిలమిలలాడాయి. ముక్కు చివర చిరు చెమటలు ముత్యాలే అయ్యాయి.

'నిన్ను...!' అన్నాడు చైతన్య.

'ఏముంది నాలో?'

'మాటల కందనిది!'

'అలాగా! చిత్రలేఖనం' వదిలి పెట్టి కవిత్వం నేర్చుకుంటున్నావా?'

'లేదు సుషమా! చిత్రకారుడి కుంచె యిప్పుడిప్పుడే కవిత్వం రాస్తోంది. అదంతా నీ సౌందర్య మహిమ!'

సుషమ ఆదోరకంగా నవ్వింది.

'నువ్వలా నవ్వితే నాకు బాగుండదు'

'ఎవరైనా అటే పొగిడినా నాకు బాగుండదు!'

'వాటిని తట్టుకోవడం చాలా కష్టం! నాకేమిటోగా వుంటుంది'

'అందంగా వుండడం నీ తప్పే!'

సుషమ కొన్ని క్షణాలపాటు నిశ్శబ్దంగా వుండిపోయింది.

కాలు చురుక్కుమంది. విరిగిన ఎండువుల్ల కాలికి గుచ్చుకుంది. అనంత తేజోవంతమైన కాంతి వలయం ఒక్కసారిగా మాయమయింది.

'అందంగా వుండడం నీ తప్పే!'

ఎదురుగా గోధుమరంగు విగ్రహం తళుక్కుమని కనిపించి వెంటనే మాయమయ్యింది. చుట్టూ చీకటి!

ఎండు పుల్లను పక్కకి నెట్టి చైతన్య మరో అడుగు ముందుకు వేసి చెయ్యి చాపాడు.

నగ్నంగా గోధుమరంగు విగ్రహం చేతికందింది. నున్నటి శిల్పం. దాని ఎగుడుదిగుడులు, వట్రువైన అవయవాల పొందిక చైతన్యను వివశుణ్ణి చేస్తోన్నాయి. విగ్రహమే అయితే ఏం గాక! సుషమ ఆకారం అది! దుస్తుల చాటున దాగిన కండరాల శిల్పం!

'సుషమా!'

'వూ!'

'నీ విగ్రహం గొప్ప పొందికగా వుంటుంది సుమా!'

'అంటే?'

'అదేం ప్రశ్న?'

'నువ్వు విగ్రహం పోగొట్టుకుంటున్నావా?'

కథానిక



'ఇంచుమించు!'

'నీ కళ్ళన్నీ నా మెడకింద తేనెరంగు వుట్టుమచ్చ మీదే!'

'అవును. కంఠం కింది లోతులో.. పెసర బద్దంత!'

'కేవలం వుట్టుమచ్చలో అంత ఆకర్షణ వుందా?'

'నీ అందం గురించీ నీ ఆకర్షణ గురించి నీకు తెలియక అలామాట్లాడుతున్నావు!'

'పోనీ.. నువ్వు మాట్లాడు...!'

హెడ్‌లైట్ల కాంతి అకస్మాత్తుగా చీకట్లు చీల్చు కుంటూ అతడిని దాటుకుంటూ పోయింది. చైతన్య స్పృహలోకి వచ్చాడు. సుషమ మెరిసింది క్షణాల పాటు.

చిత్రంలో సుషమను ఎంత అందంగా చిత్రిం చాడు తాను. ముఖ్యంగా కంఠం ముడి మిగువగా తేనెరంగులో వుట్టుమచ్చ. అదే ఆర్ట్‌గాలరీలో రసజ్ఞుల దృష్టిని ఆకర్షించింది.

'చూడు బ్రదర్!' సిగరెట్ దమ్ము మరింత గట్టిగా పీల్చాడు రామ్. 'ఇది నా వూహా సుందరి! దీనికి వుట్టుమచ్చ అద్ది జీవం పోశావు. ఇలాంటి సుందరి నాకు తారసపడితేనే గాని తాగుడు మానుకోలేను!'

చైతన్య పళ్ళు బిగపట్టాడు.

రామ్ గొప్ప చిత్రకారుడు. రంగులు కలిపి కుంచె అందుకున్నాడంటే ఏం చిత్రాలు సృష్టిస్తాడో అత డికే తెలియదు. అత్యద్భుతకళాస్వరూపాలు అతడి వ్రేలి కొసల్లోంచి బయటి కొస్తాయి. అలాంటి వాడు తన వూహాసుందరిని మెచ్చుకుంటున్నా డంటే అదేమీ తక్కువ సంగతి కాదు. నిజంగానే సుషమ లాంటి మహా సౌందర్యవతి అతడి కందితె అతడు తన వ్యసనాలకు చివరి చీటి రాస్తాడా? ఏమో. తన కాటే నమ్మకం కలగలేదు. అతడిలో మహాకళాతపస్వి దాగి వున్నాడు. అది మటుకు నిజం! సుషమకి అతడి వంటి కళాస్వరూపి భర్తగా దొరకడం సుషమ అదృష్టం. కళాభిరుచి లేని వాడు ఆమెకు భర్తగా దొరికితే సంపెంగకి కొయ్యముక్క తగిల్చినట్టుంటుంది. పైగా రామ్ ధనవంతుడు..



తన వంటి పేదకళాకారుడు కాదు రామ్!

అందుకే సుషమ అదృష్టవంతురాలనుకున్నది!

సుషమకి అతడిని దూరం నుంచి చూపించాడు కూడా!

'ఎవరతను?' అడిగింది సుషమ!

విసనకర్రల్లాంటి కనురెప్పలు ఆసక్తిగా కదిల్చింది సుషమ.

'అతడికి నువ్వు ఊహాసుందరివి! ఆ మాటకొస్తే లక్షలాది మందికి కూడా!' అన్నాడు తాను.

'అందంగా వుండడం నా తప్పే!'

'రామ్ విషయంలో మాత్రం కాదు!'

'ఎందువల్ల?'

'రామ్ మాత్రమే నిన్ను సుఖపెట్టగతడు!'

'వూ! నువ్వో...!'

'నాకు మిగిలినవి చప్పట్లే! చిత్రలేఖనం ఒరగబెట్టింది నాకేమీ లేదు'

'లేకపోతే నన్ను పెళ్ళి చేసుకుని వుండే వాడివా?'

తనకి షాక్ తగిలింది. సుషమ మాట్లాడేదమిటి? తన మీద ఆమెకు ఓ అభిప్రాయముందా? ఛ..ఛ..రత్నాన్ని మసిగుడ్డతో చుట్టినట్టు!

ఆమెకు తనను పెళ్ళిచేసుకోవడం ఒక త్యాగం కావచ్చు. కాని తానామెను పెళ్ళాడడం మాత్రం ఒక ద్రోహం! ఆమె వంటి దంతపు బొమ్మనుంచడానికి అంతఃపురం కాదుకదా! అతుకులతుకుల గుడిసె కూడా ఏర్పాటు చేయలేదు తాను.

చైతన్య ఇక వూహించుకోలేక పోయాడు.

సుషమ యిప్పుడెలా వుంది? ఎక్కడుంది? ఆమెనగ్నవిగ్రహం యిక్కడికెలా వచ్చింది?

ఎక్స్‌టెర్నల్ ఎగ్జామినర్‌గా యూనివర్శిటీలో అడుగుపెట్టడం మంచిదే అయ్యింది. సుషమ ఇక్కడే వుంది. యూనివర్శిటీలో కాకపోయినా ఆమె చిరునామా తెలిసే అవకాశంవుంది!

రామ్!

మెదడు తినేసే ఆలోచనలు!

బాహ్యప్రేరణకి స్పందించే మనసు వుండడం ఒక్కోసారి ఎంత కిరాతకంగా తయారవుతుంది?

సుషమకేమయ్యింది?

తన నగ్నశరీరాన్ని ఎందుకు నిర్లజ్జగా శిల్పుల ఎదుట ప్రదర్శనకి పెట్టింది. పిరుదుల క్రిందవరకూ మలిచిన ఆమె శిల్పాన్ని ఎలా తీర్చిదిద్దగలదో తనకు తెలియనిది కాదు.

శిల్పి ఆమెను ఎన్నో కోణాల్లో పరిశీలిస్తాడు.

నీడ పడని పద్ధతిలో చుట్టూ ఫ్లడ్‌లైట్స్ అమర్చి ఆమె ఒంట్లో ప్రతి మలుపునూ పరీక్షిస్తాడు. రోజులకు రోజులపాటు విసుగు లేకుండా విరామం తెలియకుండా సుషమ అదే భంగిమలో నిలబడి వుండాలి.

అరచేతులు మెడకానించి రెండువైపులా పైకి కోణం లేచేలాగా మోచేతులుంచి వెనక్కి సుతారంగా వాలి నిలబడింది సుషమ.

లేతచీకట్లో సైతం గుర్తుపట్టగలిగే పుట్టుమచ్చ-తేనెరంగులో.

చైతన్య యిక విగ్రహం వద్ద ఆగలేక పోయాడు.

అతడి మనసంతా కకావికలమై పోయింది.

చీకట్లోంచి నడుచుకుంటూ కారు సమీపించాడు చైతన్య.

మర్నాటి ఉదయాన్నే ప్రిన్సిపాల్స్ ఆఫీసుకు చేరుకున్నాడు చైతన్య.

'ఆమె పేరు మీకెలా తెలుసు?' అడిగాడు గుమాస్తా.

'నేను చిత్రకారుడిని! వృత్తిరీత్యా ఆమె తెలుసు!'

'పేరు..?'

'చైతన్య!'

గుమాస్తా కళ్ళు మిలమిలలాడాయి. 'పెయింటింగ్‌లో మొన్నజాతీయఅవార్డు సాధించారు. ఆ చైతన్య మీరేనా?'

తలూపాడు.

'కూర్చోండి సార్! నిలబడిపోయారు' లేచాడు గుమాస్తా. చైతన్య కూర్చున్న తర్వాత తిరిగి కూర్చున్నాడు.

'తన అడ్రస్ ఎవరికీ యివ్వవద్దన్నారు సర్!'

'ఎందువల్లోచెప్పింది సుషమ?'

ఇబ్బందిగా కదిలాడు గుమాస్తా.

'రామ్ వల్ల మీకెలాంటి యిబ్బందీ రాదు!' నవ్వాడు చైతన్య.

ఈసారి గుమాస్తా ఆదోరకంగా చూచి,చకచక లెడ్జర్స్ తిప్పి ఒక అడ్రస్‌రాసి అందించాడు. అతడికి కృతజ్ఞతలు చెప్పకుని ఆఫీసులోంచి బయటపడ్డాడు.

కారు సందులు గొందులు తిరగలేక ఒక ఎలక్ట్రిక్ స్తంభం దగ్గర ఆగిపోయింది.

ఇళ్ళ నెంబర్లు వెతుక్కుంటూ నడక పుచ్చుకున్నాడు చైతన్య.

తనక్కావలసిన యిల్లు ఆ రూపంలో వుంటుందని చైతన్య కలలో కూడా వూహించి వుండడు.



**మంచి భార్య**

సినీ హీరోలకు, హీరోయిన్లకు మధ్య సాన్నిహిత్యం చూసి హీరోల భార్యలు ఇన్‌సెక్యూరిటీ ఫీలవ్వడం మామూలే. అయితే గోవిందా, అనిల్‌కపూర్‌ల భార్యలు మాత్రం ఇందుకు భిన్నం. ఇద్దరి పేర్లూ సునీతలే. గోవిందా, కరిష్మాతో కలసి షూటింగ్‌కు సౌత్‌ఆఫ్రికా వెడితే సునీత పిల్లల్ని తీసుకుని లండన్‌కు వెళ్ళింది. అనిల్‌కపూర్ భార్య షూటింగులప్పుడు అతనివెంట వెళ్ళదు. ఈ ఇద్దరు హీరోలు తమ అదృష్టానికి తెగ మురుస్తూ వుంటారు.

అది ఇల్లు కాదు! అవుట్ హౌస్. పక్కనే వున్న కాళీ స్థలంలో కక్కుర్తి ఇంటి యజమాని దింపిన పాతరేకుల షెడ్! గోనె గుడ్డల ద్వారబంధాలు, చిరుగుల తడికెల గోడలు, కొండకో న్యూస్‌పేపర్ల అతుకులు!

ఉతికిన బట్టలు తాటి మీద ఆరబెడ్తోంది ఆమె. అదే ఒడ్డూ, అదే పొడుగు! చైతన్యలో వున్నచిత్రకారుడికి ఆమె రూపం బాగా తెలుసు.

సుషమ తల తిప్పి చూసింది. తన కళ్ళను తానే నమ్మలేక పోయింది. ఎక్కడో నేషనల్ ఆర్ట్ అకాడమీలో వున్నత స్థానంలోవున్న వ్యక్తి, ప్రముఖ చిత్రకారుడు అయిన చైతన్య యింత మారుమూల స్థలానికి రాగలడని ఆమె వూహించలేదు.

ఎక్కడ ఢిల్లీ?

ఎక్కడి అల్లిపురం? విశాఖపట్నంలో యిరుకు మూల ప్రాంతం.

'చైతూ..!' గుండె కవాటాల్లోంచి మస్తిష్కం అరల్లోంచి చివ్వున తన్నుకుంటూ వచ్చిన ఆత్మీయ రాగం!

'నువ్వేనా?' గుటక వేశాడు చైతన్య.

తన కళ్ళూ మెదడూ మోసం చేస్తున్నాయన్న భావన అతడిని తొలచి వేస్తోంది. అదే ఒడ్డూ! అదే పొడుగు! కాని ఆమె మొహం మారిపోయింది. కాని ఏమూలో ఆమె సహజరూపం వుండి వుడిగి దోబూచు లాడుతోంది.

'ఏం? అంతమారిపోయానా? పద! కుటీరం పావనం చేద్దువు గానీ.. సారీ.. ఇది కుటీరం కాదు!'

'సుషమా!' అతడి గొంతులో అడ్డుపడుతున్నదేమిటో తెలిస్తే సెంటిమెంట్ల కవచం లోతుపాతుల్లో ఎందుకంత కన్నీటిపొరలు దాగి వుంటాయో కనిపెట్టేవాడు మనిషి.

తన ప్రమేయం లేకుండానే రేకుల షెడ్డులోకి నడిచాడు చైతన్యస

'రామ్ ఎక్కడ?' అన్నాడు.

'వూళ్ళోకి వెళ్లారు' అంది సుషమ. అంటూనే అతడికి కుర్చీ చూపించింది.

ఒకటే గది! సామగ్రి కూడా క్లుప్తంగా వుంది. కుర్చీ ఒక్కటే! అందులోనే చైతన్య కూర్చున్నాడు. రెండు స్టూలు పీటలున్నాయి. చుట్టూకర్రలతో కట్టిన దండేల మీద బట్టలు వ్రేలాడుతున్నాయి.

'నిన్ను యిక్కడ చూస్తాననుకోలేదు!' అంది సుషమ.

ఆమె చేతిలోంచి మంచినీళ్ళ గ్లాసందుకున్నాడు చైతన్య.

'నిన్నూ యిలా చూస్తాననుకోలేదు. అస్తంతా ఏమైపోయింది! రామ్‌కి మంచి పేరుంది. కుంచె పట్టుకుంటే వేల రూపాయలు కురుస్తాయి. ఈ పాటికి అంతర్జాతీయంగా ఎదిగిపోవలసిన చిత్రకారుడు రామ్!'

తల దించుకుంది సుషమ.

రెండుగుక్కలు తాగి మంచినీళ్ళ గ్లాసుని క్రింద పెట్టాడు చైతన్య.

'అలా కూర్చో సుషమా!'

స్టూలు పీట లాక్కుంది సుషమ.

మాటలకందని భావాలు అనిశ్శబ్దంలో కొన్ని వేల రకాల భావ ప్రకటనలు ఆ కొద్ది క్షణాల్లో.

తాగుడు ఒక దుర్వ్యసనం: కొంతమందికది మెట్లుమెట్లుగా ఎక్కడానికి సహకరించవచ్చు. ఎక్కువమందిని మాత్రం అధోగతికి దింపుతుంది. అదుపుతప్పిన వ్యసనం రామ్ ఆస్తిని కరగబెట్టి అంతటితో వూరుకోలేదు. అతడిలోని చిత్రకళా సామర్థ్యాన్ని సైతం చంపి వుంటుంది.

లేకపోతే సుషమ ఒక మోడల్‌గా పనిచెయ్యవలసిన అవసరం రావడమేమిటి? అందులోనూ నగ్నంగా ఫోజు యిచ్చే మోడల్‌గా.

చైతన్యకి ఒళ్ళు జలదరించింది. ఆ జలదరింపే నిశ్శబ్దాన్ని పగులగొట్టింది.

'ఇక్కడికి ఎక్స్‌టెర్నల్ ఎగ్జామినర్‌గా వచ్చాను' అన్నాడు చైతన్య.

అతడాశించిన రియాక్షన్ సుషమ మొహంలో కనిపించింది.

'డిపార్ట్‌మెంట్‌కి వెళ్ళి వచ్చావా!' అడిగింది సుషమ.

కొద్ది క్షణాల నిశ్శబ్దం తర్వాత చిన్నగా నిట్టూర్చి 'ఇక్కడికి రాకుండా వుంటే బాగుండేది!' అన్నాడు చైతన్య.

'నువ్వు ఇంతగా బాధపడతావనుకోలేదు'

'సుషమా! నేను బాధపడింది దరిద్రస్థితి గురించి కాదు. నేను కూడా దరిద్రంలోనే పుట్టాను. దరిద్రంలోనే ఎదిగాను. నా కృషికి విలువ లేని రోజులు గడిపాను. రోజులు కావవి. దుర్భర సంవత్సరాలు! కాని పరువుకు సంబంధించి.. ఎన్నడూ..'

చురుక్కుమన్నట్టు కదిలింది సుషమ.

'నువ్వనేదేమిటి?' అంది ఏడుపు గొంతుతో.

చైతన్య తలదించుకున్నాడు. నిమిషాలు నిశ్శబ్దంలోకి కరుగుతున్నాయి. రెండు శిలా ప్రతిమలు ఎదురెదురుగా వున్నట్టు వాళ్ళిద్దరూ–

'మీ ఆవిడ ఎలా వుంటుంది?'–

'బాగానే వుంటుంది!'

'ఏవూరు?'

'ప్చ్.. నాకే తెలియదు!'

'చైతన్యా! ఇంకా నా స్మృతుల్లోంచి తప్పుకోలేదు'

'అది నా అదృష్టంగా భావిస్తాను. నీకూ నాకు ముడిపడిపోయి వుందని నాకు తోచేది. కాని.. నేను సుఖపడాలని, రామ్‌కి ఫేవర్ చెయ్యాలనే చూశాను. ఇప్పుడు కాలం వెనక్కిరాదు'

'నువ్వు తలుచుకుంటే సాధ్యం కానిదేముంది?'

'చైతన్యా..!'

'నీ సంసారానికి ద్రోహం చేసుకోమని చెప్పన్నేను. కాని నువ్వు కావాలనుకుంటే నీ జీవితం పంచుకోవడానికి నేను సిద్ధం!'

'ప్చ్.. నీకంటూ ఏముంది ఈ కట్టెలో?'

'ఇది జాలి కాదు సుషమా!'

'ముమ్మాటికీ ప్రేమే! కాదనను. కాని ఆ ప్రేమ భావానికి నేను చాలను! నా మనస్సు చాలా గాయపడింది. ఎన్నో చేదు అనుభవాలు! ఎన్నెన్నో విస్మృతులు. ఈకట్టెలో మనస్సనేదే లేదు'



**సుభాష్‌ను కాదన్న ఐశ్వర్యా**

సుభాష్ ఘై మాధురీ దీక్షిత్ దగ్గర నుండి ఎందరో తారలకు గాడ్ ఫాదరైతే కావచ్చు కానీ ప్రపంచ సుందరి ఐశ్వర్యారాయ్‌కు కాదు. ఆమె ఇటీవల సుభాష్ ఘై ఆఫర్ చేసిన సినిమాను తిరస్కరించింది. రిషికపూర్ దర్శకత్వం వహించే సినిమా సైన్ చేసింది.

'అందుకే సుషమా! నీ మనస్సులో సౌకుమార్యం నింపుతాను. నా మనస్సు నీకు తెలుసు. ప్రేమ వేరు! కామం వేరు! ఈ మధ్య కాలంలో ఎంతో మందివి నగ్నచిత్రాలు, ఆయిల్ పెయింటింగ్స్ సృష్టించాను. ఎంతో మంది అందగత్తెలు పరిచయమయ్యారు. నేను ప్రస్తుతమున్న హోదా ఒక కారణం. కాని ఇంతవరకు ఘోటక బ్రహ్మచారినే నేను. నమ్ముతావా?'

సుషమ రెప్పవాల్చకుండా చూస్తోంది.

అతడి కళ్ళు ఆమె కంఠం ముడి క్రింద గుంటలో వుట్టుమచ్చమీదే అతుక్కుపోయాయి.

అదే తేనెరంగు పుట్టుమచ్చ.

నమ్మలేనట్టు, ఆమె కళ్ళు విస్మయం ప్రదర్శించాయి.

'అసంభవమనుకుంటున్నావ్ కదూ! నిజమే, తొలి అనుభవం ఎలా వుంటుందో అని అతెరను అలాగే వుంచాను. ఆవిష్కరించని శిలా ప్రతిమలాగా!'

సుషమ అతడి చేతులందుకుంది. కళ్ళకద్దుకుని గొల్లుమంది. ఏడుస్తోంది. కుళ్ళి కుళ్ళి ఏడుస్తోంది. సముదాయించడం అతడి శక్యం కాలేదు.

సంవత్సరాల తరబడి దాచుకున్న దుఃఖ సముద్రం అమెది. ఇప్పుడే కట్టతెగింది.

* * * *

'కారు ఇక్కడెందుకు ఆపావు?'

చైతన్య ఆమె వైపు చూశాడు. అవుట్‌గేట్ లోపల అశోకవృక్షానికి దగ్గరగా కారాపాడు.

'కంగారు పడక! దిగు. అటు వెళ్దాం'

'ఎక్కడికి?'

'చెట్టుకిందికి'

'....'

'నీ శిల్పం దగ్గరికి!'

కారుదిగేదల్లా సుషమ అప్రయత్నంగా విరమించుకుంది. 'ఎందుకు?' అంది నూతిలోంచి మాట్లాడుతున్న దానిలాగా!

'నీ శిల్పం మీద పుట్టుమచ్చ నా సొంతం. నీ

గురజాడ వీధి
శీర్షికలో
కొండముది
శ్రీరామచంద్ర
మూర్తి
నగరంలో నారి
కథ
వచ్చేవారం


# ఉత్తర భారత యాత్రలు

| | Frequency | Fare Rs. |
|---|---|---|
| 1. Delhi - Badrinath - Kedarnath - Gangotri - Yamunotri - Delhi | Every Friday | 4,000/- |
| 2. Delhi - Badrinath - Kedarnath - Delhi | Every Mon/Fri (Non-AC) | 2,300/- |
| | (AC) | 2,800/- |
| 3. Delhi - Allahabad - Varanasi - Gaya - Ayodhya - Delhi | Every Friday | 2,700/- |

Fare includes Dormitory accommodation. Veg. food enroute, transport and guide services. We are running approved LTC tours for Central Government employees. All tours are by Super Deluxe buses, starting from our New Delhi Office. LUCKY WINNERS TRAVELLING IN OUR BUSES WILL RECEIVE PRIZES AND MADRAS - SINGAPORE - MADRAS AIR TICKET. Contact our offices at Bangalore Ph : 2262633, Vijayawada Ph : 62227, Madras Ph : 585253, Visakhapatnam Ph : 545565, Bombay Ph : 2624560 for advance reservations మీరు ఢిల్లీ వచ్చినపుడు ఆధునాతన సౌకర్యములతో నిర్మింపబడిన 100 రూములు గల "హోటల్ పదరన్" లో బస చేయండి. ఢిల్లీలో రుచికరమైన గోంగూర, ఆవకాయ పచ్చళ్ళతో తెలుగు భోజనం మా హోటల్లోని అమరావతి/సుప్రభాత్ రెస్టారెంట్లలో లభించును.


**HOTEL SOUTHERN/SOUTHERN TRAVELS (P) LTD.**

(Recognised by Department of Tourism Govt. of India)

ఢిల్లీలోని తెలుగు వారి ప్రముఖ వాణిజ్య సంస్థ

| | |
|---|---|
| 18/2, Arya Samaj Road, Karol Bagh, New Delhi - 5, Phones : 5782932, 5739508 Fax : 011-5751308, | No. 10, Swamalok Complex, Near Apsara Theatre, Eluru Road, Governorpet, Vijayawada - 520 002. Phones : 62227 & 66624. |


SUVARNA







చేత్తో నువ్వే ఆ మచ్చ చెరిపెయ్యాలి'

'హూ! నీ పిచ్చి కానీ–చెరిపేస్తే ఏం వొరుగుతుంది? నా ఒంట్లో మారుమూలలన్నీ అక్కడ ప్రదర్శన పెట్టాక..!'

'అదంతా సౌందర్యారాధన! నా కభ్యంతరం లేదు'

'నిజం చెప్ప చైతూ! నీకు చాలా బాధగా వుంది కదూ!'

'లేదు సుషమా! నన్ను నమ్ము! నిజం చెబుతున్నాను. నాకెలాంటి సిగ్గూ కలగడం లేదు'

'ఏం! ఎందువల్ల! నన్ను నీ సొత్తుచేసుకోవాలనుకుంటున్నావుకదూ!'

చైతన్య నవ్వాడు.

'ఎందుకు నవ్వుతావు...'

'ఎందుకా? మార్లిన్ మన్రో ఒకప్పుడు బీద స్థితిలో వుండగా నగ్నంగా ఫోటోలకు ఫోజులిచ్చింది. తరువాత ఆమె అగ్రశ్రేణి నటి అయ్యి తన ఫోటోను ఒక హోటల్ గోడకి చూసింది. నగ్నంగా ఆమె దిగిన ఫోటోయే అది! అక్కడ ఆమె నగ్నచిత్రం వుంచినందుకు హోటల్ యజమాని కలవరపడిపోయి తత్తరపాటుతో పదరు చిత్రాన్ని తొలగించబోయాడు. ఆమె వారించింది. 'అది ఒకప్పటి నా బీదస్థితికి దాఖలా! దాన్నలాగే వుంచండి!' అంది.

'ఇదంతా 'నాకెందుకు చెప్పావో నా కర్థమయ్యింది'

'బీదరికం తప్పు కాదు. ఆదశలోంచి అనుభవాలు మర్చిపోయినట్టు నటించడం తప్పు'

'నిజమే చైతూ! మార్లిన్ మన్రో అంతగొప్ప వ్యక్తిని కాదు నేను. కాని ఈ శిల్పం వల్ల వచ్చిన రెండువేల రూపాయలు ఎంతో వుపయోగపడ్డాయి'

'విస్కీ బాటిల్స్‌కా?'

'కాదుచైతూ! ఆయనకి కాన్సర్ ప్రారంభమయింది. మొదటి దశలోనే వుంది కాబట్టి త్వరగా నయమయింది. ఇక్కడ చెట్టుకింద నా. బొమ్మే లేకపోయి వుంటే రామ్ అనే సజీవ విగ్రహం వుండేది కాదు'

నిశ్శబ్దంలో కూరుకు పోయాడు చైతన్య.

చెట్ల మధ్య అడుగుల చప్పుడు. ఎగుడు దిగుడు కాళ్ళతో నడుస్తోన్నట్టు!


'ఎవరది?' అంది సుషమ.

చుట్టూ చీకటి! ఎండువుల్లలు విరుగుతున్నాయి. ఆకులు పెళపెళలాడుతోన్నాయి. అడుగుల చప్పుడు యింకా.. యింకా.. సిమెంట్ తిన్నెమీద దబ్బున పడిన చప్పుడు!

'సుషీ.. ఒక మూలుగు!'

చైతన్య ముందుకు కదిలాడు. అతడి అక్కున సుషమ. గువ్వ పిట్టలాగా ఒదిగి!

వుండీ వుడిగే ట్యూబ్‌లైట్ కాంతి!



**నానా కండలు**

నానా పటేకర్ వయసు 46 సంవత్సరాలు. ఇప్పటికీ దిట్టంగా కన్పించాలని ప్రయత్నిస్తుంటాడు. ఈ మధ్య ఓ సినిమాలో ప్రొఫెషనల్ కిల్లర్‌గా కన్పించేందుకు కండలు పెంచేందుకు ఒక స్వంత జిమ్‌ము ఏర్పాటు చేసుకున్నాడు.

ఒకటా రెండా మూడా! వాళ్ళిద్దరివీ ఏడడుగులు! ఆమె శరీర స్పర్శ అతి సుఖంగా వుంది. ప్రపంచాన్ని జయించినట్టు ఒక అనుభూతి. మృదువుగా ఆమె కంఠం క్రింది తేనెరంగు పుట్టుమచ్చ తడిమాడు చైతన్య.

తన్మయత్వంతో వాళ్ళిద్దరూ వణుకుతున్నారు.

'సుషీ.. నన్ను క్షమించు.. నాకోసం...నువ్వు నీ శరీరం బట్టలన్నీ యిప్పేసి చూపించేవు. సుషీ.. నా రోగం కోసం.. అసలా రోగం ఎందుకొచ్చిందో కూడా నీకు తెలుసు. కానీ ఏం లాభం? ఈ శరీరం ఎంతకాలం ఇలా ప్చ్.. ఇది ఎప్పుడు రాలిపోద్దో–కాని ఏ పాపిష్టి బతుకోనాది. నువ్వు అన్నీ వదిలిపెట్టి.. నన్ను క్షమించు..!'

'రామ్!' గుటక మింగాడు చైతన్య.

సిమెంట్ తిన్నెమీద కుప్పలాంటి శరీరం. సుషమ తన ఒంటి మీది పరాయి మగాడి పట్టు తప్పించుకుంది. ముందుక్కదిలింది. ఒక కెరటం లాగా!

'రామ్ రామ్ రామ్..!' కుప్పలాంటి శరీరం మీద పడి కావిలించుకుని బోరుమని ఏడుస్తోంది.

చైతన్య స్థాణువైపోయాడు. నిశ్శబ్దం అతడి పాత్ర యిపోయింది.

మనసు పొరల్లోంచి జల వూరుతోంది.

అదే కాబోలు చైతన్య కళ్ళకడ్డంగా ఒక తెరలాగా జారుతోంది. ట్యూబ్‌లైట్ ఇంకా వుండీ వుడీ వెలుగుతోంది. అది తప్ప తన చుట్టూ చీకటి!

వాళ్ళిద్దరిమీదా 'చీకటే!'

'రామ్' ఎక్కడో కుహరాలు చింపుకొంటూ ఒక అడగొంతు రోదిస్తోంది.

తరతరాల బలహీనపు గొంతు అదే అని చైతన్యకి ఇప్పుడర్థమవుతోంది.

(మార్లిన్ మన్రో స్మృతికి కళాంజలితో)